
ప్రజాశక్తి
శనివారం 15 నవంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కష్టపడి కాదు..ఇష్టపడి చదవాలి..

ప్రజాశక్తి-నెల్లూరు
విద్యార్థులు అందరూ ఇష్ట పడి చదవడం నేర్చుకోవాలని మూడవ పట్టణ ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం నగరంలోని పిఎంఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఆవాజ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15 న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95 జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 3వ పట్టన ఎస్ ఐ బాలకృష్ణ హాజరయ్యారు. ముందుగా చిల్డ్రన్స్ డే సందర్భాన్ని పురస్కరించుకోని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు ఆర్ సుధా వైదేహి, ఎస్ మోహన్ రావు, టి రాజయ్య తో పాటు ఇతర ఉపాధ్యాయులు, ఆవాజ్ నగర అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫయాజ్ షేక్ రియాజ్ నగర కమిటీ సభ్యులు షేక్ మజాహిద్, ఫయాజ్, షాహుల్, అమాన్, అలీ రాహిల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ బాలకృష్ణ

వైట్ కాలర్..‘దందా’..!

◆బరుగుతోన్న ఆగడాలు
◆గ్రీవెన్స్‌లో కలెక్టర్, ఎస్పిలకు వచ్చేవి ఇవే

ఆర్థిక నేరగాళ్ల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి... ఏదొక వంకతో సామాన్య, మధ్యతరగతి జనాన్ని దోపిడీ చేస్తున్నారు. ఇప్పుడు ఈ రకం ఫిర్యాదు ఎస్పి, కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఎక్కువయ్యాయి.. డబ్బు కోసం పెద్ద ఎత్తున దందాలు నడుస్తున్నాయి. ఎలాంటి పని లేకుండా కొందరు స్మార్ట్‌గా దండకాలు సాగిస్తున్నారు. ఇందులో యువత పెద్ద ఎత్తున పాల్గొంటుంది. రోజువారి ఖర్చులు, మద్యానికి అలవాటు పడి ఈ తరహా వ్యవహారాలు నడుపుతున్నారు. కలెక్టర్, ఎస్పి కార్యాలయాలతోపాటు ఇతర గ్రీవెన్స్‌లో ఆ మోసాలపైనే ఫిర్యాదులు వస్తున్నాయి...చీటిల పేరుతోనూ కొందరు వ్యక్తులు పేదల, మధ్యతరగతి వద్ద కోట్లు కొల్లకొడుతున్నారు. ఇటీవల పెన్నా వద్ద జరిగిన కేవలం ఐదు వందల కోసం ఇద్దరిని అత్యంత దారుణంగా హత్య చేశారు...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
మారుతోన్న కాలంలో డబ్బు, డాబు..కోసం సులభం...ఉచితంగా డబ్బు సంపాదించడానికి కొందరు యువత సిద్ధమయ్యారు. ఇటీవల జిల్లాలో ఈ రకమైన దందా సాగుతుంది. నలుగు ఐదుగురు యువకులు స్కూటర్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక చంకలో ఓచర్ బుక్స్‌తో దర్శనమిస్తున్నారు. తమ కుల సంఘం సభలు, సమావేశాలు, సన్మానాలున్నాయని ఎవరు తెలియకుండా ఏదొక సంఘం పేరు చెప్పుకొని నకిలీ పుస్తకాలు ముద్రించి జనం మీద పడుతున్నారు.ఇటీవల కొందరు యువకులు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంతోపాటు ఇతర జిల్లా కార్యాలయాల్లో మీడియా పేరుతోనూ, సంఘాల పేరుతోనూ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఎంతో కొంత ఇచ్చే వరకు పీడిస్తున్నారు. వ్యాపారులు, రాజకీయ నేతలు, రొయ్య రైతులు టార్గెట్ చేస్తున్నారు.. తమ సంఘానికి నిధులుకావాలని డబ్బులు ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మీరు ఏ సంఘం ? ఎక్కడ నుండి వచ్చారు..? మీకు డబ్బు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించినా ఫలితం ఉండడం లేదు. . ఏదొక సంఘం పేరు చెప్పి మాకు ఇన్ని వేలు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారు. . ఇవ్వకుంటే చూస్తాం... అంటూ కొందరు బెదిరించినట్లు తెలిసింది.. కొందరు యూటూబ్ చానల్స్, ఇతర పేర్ల తోనూ దందాలు చేస్తున్నారు. . . నెల్లూరు నగరంలో మరి కొందరు స్వచ్ఛంధ సంస్థల పేరుతోనూ, అనాథబాలలు ఆదుకుంటామని, ఆగడాలకు పాల్పడుతున్నారు. ఇందుకు అమ్మాయిలను వినియోగించుకుంటున్నారు. బిల్లు బుక్స్ ముద్రించి ఇంటింటికి, షాపు షాపునకు వెళ్లి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక దేవాలయాల పేరుతో దందా అంతా ఇంతా కాదు. ఎక్కడ, ఏ దేవుడు ఆలయం. ఎప్పుడు కడుతున్నారో తెలియదు. గుడుల పేరుతో పుస్తకాలు పట్టుకొని వ్యాపారులు, మహిళలు లక్ష్యంగా దందాలుచేస్తున్నారు. మద్యం, ఇతర వ్యసనాలకు అలవాటు పడ్డ యువత దొంగతనాలకు పాల్పడడమే కాకుండా, ఇలాంటి వ్యవహారాల్లో ఉంటున్నారు. వీరికి పోటీగా వైట్ కాలర్ మోసగాళ్లు నగరంలో సంచారం ఎక్కువైపోయింది. ఐరన్ ఖద్దర్ దుస్తులు ధరించి క్లాస్‌గా బిక్షాటన చేస్తున్నారు. “ సార్ నేను షార్‌లో పనిచేస్తున్నా నెల్లూరు పనిమీద వచ్చాను. పర్సుపోయింది..’ ఇలా మోసాలకు పాల్పడుతున్నారు. కలెక్టర్, ఎస్పి కార్యాలయాల తోపాటు, పలు సంఘాలు, అధికార పార్టీ , ప్రతిపక్ష పార్టీల చోటా నాయకులు వైట్ కాలర్ దందాలకు పాల్పడుతున్నారు. మంత్రులు, ఎంఎల్ ఎలు, అదికారుల వద్ద పనులు చేయిస్తామని పెద్ద ఎత్తున సామాన్యులను ఇబ్బందులు పెడుతు న్నారనే ఆరోపణలున్నాయి.


బాధితురాలను వివరాలు అడుగుతున్న ఎస్పి

గ్రీవెన్‌లో ఇవే ఫిర్యాదు...!
ప్రతి సోమవారమూ జరిగే గ్రీవెన్స్‌లో ఈ తరహా ఫిర్యాదు అందుతున్నాయి. కలెక్టర్, ఎస్పి గ్రీవెన్స్‌కు వచ్చే అర్జీల్లో 80 శాతం అర్థిక నేరాలు, వైట్ కాలర్ మోసాలపైనే ఫిర్యాదులొస్తున్నాయి.. చీటీలు, వైట్ కాలర్ మోసాలు, డబ్బులు తీసుకొని ఎగవేతలు, వివిధ రాకాల పేరుతో మోసాలు ఫిర్యాదు అందుతున్నాయి. డివిజన్, మండల స్థాయి లోనూ ఈ తరహా మోసాలు పెరుగు తున్నాయి. అధికారులు చెబుతున్నా ఏళ్లతరబడి ఇదే తరహా మోసాలకు సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పోలీసులు వైట్ కాలర్ నేరాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు...

ఎన్‌టిఆర్ నగర్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు:
స్థానిక 11 వ డివిజన్ , ఎన్‌టిఆర్ నగర్ మూడు జెండాల సెంటర్ ప్రాంతంలో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో నారాయణ హాస్పిటల్ ఆన్ విల్స్ మీ ఇంటి వద్దకే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి 11వ డివిజన్ టిడిపి అధ్యక్షులు గొడ్డేటి.నాగేంద్ర పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మంత్రి నారాయణ ప్రజల ఆరోగ్యం,సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ముందుకు పోతున్నారన్నారు. ఏ.కార్యక్రమంలో టిడిపి నాయకులు గోతం.బాలకృష్ణ, ఆవుల. శ్రీనివాసులు, ఎ.రామ్ బాబు, నారాయణ, ఎ.నాగార్జున, పి.రాజేశ్వరి, శ్రీకాంత్,జి.సాయి పాల్గొన్నారు.

అంతర్జాతీయ వెబ్‌నార్ సదస్సు

ప్రజాశక్తి-కందుకూరు
2025 డిసెంబర్18, 19 తేదీలలో కందుకూరు టీఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అంతర్జాల సదస్సు భాష – సాహిత్యం – రాజకీయ రంగాలలో నూతన ధోరణులు – విశ్లేషణ అనే అంశంపై తెలుగు, ఇంగ్లీషు,పొలిటికల్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవి కుమార్ తెలిపారు.రెండు రోజులపాటు నిర్వహించబడే ఈ సదస్సులో పై మూడు విభాగాలకు చెందినటువంటి అధ్యాపకులు, పరిశోధకులు పత్ర సమర్పణ చేయవచ్చును. పత్ర సమర్పకులు సమర్పించిన పత్రాలు పీర్ రివ్యూడ్ జర్నల్ లో ప్రచురింప బడతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను శుక్రవారం కళాశాలలో రిలీజ్ చేశారు.

16నుంచి ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి మరమ్మతు పనులు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్
ఆత్మకూరు బస్టాండు అండర్ బ్రిడ్జి మరమ్మతు పనులు, ఫ్లైఓవర్ పైన జాయింట్ల వద్ద రిపేర్లు తదితర నిర్మాణ పనులను ఈనెల 16వ తేదీ నుంచి చేపట్టి సుమారుగా 45 రోజులలో పూర్తి చేయనున్నామని నగర కమిషనర్ నందన్ తెలిపారు.నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, నెల్లూరు ట్రాఫిక్ విభాగం సిఐ రామకృష్ణలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కార్యాలయంలోని కామెంట్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మాట్లాడారు.నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం, ఆర్ అండ్ బి విభాగం, నేషనల్ హైవే అథారిటీలు సంయుక్తంగా సమర్పించిన నివేదిక ఆధారంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి, ఫ్లై ఓవర్ పైన 40 లక్షల రూపాయలతో నిర్మాణ పనులను చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి, ఫ్లైఓవర్ పైన ఆదివారం అర్ధరాత్రి నుంచి వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించామని స్పష్టం చేశారు. వాహనాల ప్రయాణ మార్గాలను ప్రత్యామ్నాయ దిశలలో మళ్లించి వాహన చోదకులకు అసౌకర్యం కలగకుండా మార్గాలను నిర్దేశించామని తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు నుంచి వచ్చే వాహన చోదకులు నూతన పెన్నా వారధి పైనుంచి లేదా శెట్టిగుంట రోడ్డు రైల్వే లైన్ ప్రాంతం నుంచి నగరంలోకి ప్రయాణించాలని, నవాబుపేట, బాలాజీ నగర్ పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు విజయమహల్ గేటు లేదా రామలింగాపురం అండర్ బ్రిడ్జి మార్గాన్ని నగరంలోకి ఎంచుకోవాలని స్పష్టం చేశారు.నెల్లూరు నగర ప్రజలంతా జరగనున్న అభివృద్ధి పనులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.


మాట్లాడుతున్న కమిషనర్ నందన్

అంటూ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారంపంచాయతీ సెక్రటరీ ఎంఎల్ హెచ్పిలతో సమావేశం ఏర్పాటు చేసి అంటు వ్యాధులు వ్యాపించకుండా ఉండుటకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అన్ని గ్రామాలలో శానిటేషన్, క్లోరినేషన్, ఫాగింగ్ చేయించి దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఎఎన్ఎంలు, ఎంఎల్ వాచ్‌పిలు తప్పకుండా సచివాలయంలకు నిర్ణీత సమయంలో విధులకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్‌రావు, పంచాయతీ సెక్రటరీ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల “వరల్డ్ డయాబెటిస్ డే”

ప్రజాశక్తి-నెల్లూరు:వరల్డ్ డయాబెటిస్ డే ని పురస్కరించుకుని నారాయణ హాస్పిటల్లో ప్రత్యేక డయాబెటిక్ చెకప్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు రావులపల్లి హరీష్ మాట్లాడారు. సమావేశంలో జనరల్ మెడిసిన్ వైద్యులు, పీజీ విద్యార్థులు, నారాయణ హాస్పిటల్ ఆపరేషన్స్ ఏజీఎం డాక్టరు మంజుప్రభ, పబ్లిక్ రిలేషన్స్ అండ్ మార్కెటింగ్ ఆర్.ఐ పి. సుధీర్ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం, కిసాన్ నగర్ మెయిన్ రోడ్డులోని శ్రీసాయి ప్రథమ చికిత్సలయ ఆవరణంలో పి. హెచ్.పీ సభ్యురాలు షేక్ సుభానిబి సహకారంతో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లిపురం పీ. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ కొల్లి హజరత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలోశాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, ఏ. రాజశేఖర్,యు. మాలాద్రి, జి. పెంచలయ్య, సి. స్వరూప, షేక్ శుబాన్ బి, షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

నెల్లూరు:మధుమేహంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి నివారణ, నియంత్రణ కోసం సమిష్టి కృషి చేసి భావితరాలకు మధుమేహ రహిత సమాజాన్ని అందజేద్దామని అపోలో డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టరు శ్రీరాం సతీష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అపోలో అసుపత్రిలో యూనిట్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి, ప్రముఖఎండోక్రైనాలజిస్టులు డాక్టర్ సర్ఫరాజ్, డాక్టర్ ఎం.వి రామ్మోహన్ లు పాల్గొని మధుమేహం పై అవగాహన కల్పించారు.

పక్కా గృహాలు ప్రారంభం

ప్రజాశక్తి-ముత్తుకూరు:మండలంలోని పిడతా పోలూరు గ్రామపంచాయతీ గిరిజన కాలనీలో నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రభుత్వ పక్కా గృహాలను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించబడిన 31 గృహాలను ప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు అప్పగించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్, స్థానిక టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు, నావూరి పెంచలయ్య , సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అదనపు బాధ్యతలు రద్దు చేయాలి

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్ :అంగన్వాడీలకు అదనపు బాధ్యతలను రద్దు చేయాలని, సిఐటియు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం మండలంలోని, చేవూరు, దార కాని పాడు, పరకొండపాడు, అడవిరాజుపాలెం, పూరేటిపల్లి నరసాపురం, సచివాలయాల పరిధిలో, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ధర్నాలు జరిపి, ఆయా సచివాలయాల కార్యదర్శులకు, అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో సునీత, రజిని,ఎస్.కె పద్మజ, వి.శ్రీదేవి, దివి వీరనారాయణమ్మ. డి.శివ లీల,తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు దారుణం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి దళితులపై దాడులను ప్రోత్సహిస్తుండడం అత్యంత దారుణమని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రె డ్డి విమ ర్శించారు. మండలంలోని డక్కి లివారిపాలెం గ్రామానికి చెందిన మీదూరు శీనయ్య ఇం టిని అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి శుక్రవారం ఇంటిని పరిశీలించి, బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు..కార్యక్ర మంలో వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, చిల్ల కూరు సుధీర్ రెడ్డి, మాజీ కన్వీనర్ టంగుటూరు పద్మ నాభ రెడ్డి, ఇసనాక రమేష్ రెడ్డి, సర్పంచ్ ఈదూరు రా మాచార్యులు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వేతనాల విడుదలపై హర్షం

ప్రజాశక్తి-ఉలవపాడు: రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారినిరూపించింది. చంద్రబాబు పవన్ కళ్యాణ్ దూరదృష్టి, సమానత్వ నిబద్ధత వల్లే ముస్లిముల అభివృద్ధిజరుగుతుందని తెలిపారు. మంత్రి ఫరూక్ కు, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కి ఏఎస్ పేట జనసేన మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అక్రమ సస్పెన్షన్లను ఆపాలి

ప్రజాశక్తి-నెల్లూరు:ఆర్‌టిసి సిబ్బంది పనిగంటల పెంపు, స్త్రీ శక్తి సమస్యలకు పరిష్కారం, సిబ్బందిపై సంఘ వ్యతిరేక శక్తుల దాడులు, అక్రమ సస్పెషన్లు వంటి సమస్యలకు పరిష్కారం చూపించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఆర్‌టిసి 1,2 డిపోల ఎదుట కార్మికులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఆర్‌టిసి సంస్థలో అన్ని క్యాటగిరీలల్లోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల ఎదుట నిరసన ధర్నా కార్యాక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కట్టా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కృష్ణారావులు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు ఎం నాగేంద్రరావు , రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాజేశ్వరి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె. షబ్బీర్ డి రమణయ్య, తదితర నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

నక్ష ప్రాజెక్ట్ బృందంతో సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వార్డు సచివాలయ వి.ఆర్.ఒ లు, పట్టణ ప్రణాళిక విభాగం నక్ష ప్రాజెక్ట్ బృందంతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నక్ష ప్రాజెక్టు నిర్వహణకు సంబంధిత వార్డు సచివాలయ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు అందరూ సహకరించాలని ఆదేశించారు.

సదరన్ స్లాట్ కోసం పడిగాపులు..

ప్రజాశక్తి-గుడ్లూరు: సదరన్ స్లాట్ సర్టిఫికెట్ల కోసం స్థానిక సచివాలయాల దగ్గర శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు లబ్ధిదారులు పడిగాపులు కాస్తున్నారు గుడ్లూరు సచివాలయాల్లో సర్వరూ మొరాయించి పనిచేయకపోవడంతో దరఖాస్తుదారులు నిరీక్షించారు మండలంలోని పలు సచివాలయాల్లో కంప్యూటర్లు పనిచేయకపోవడంతో పలు గ్రామాల నుంచి వికలాంగులు గుడ్లూరు ఒకటో నెంబర్ సచివాలయానికి చేరుకొని సదరును సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేశారు. సర్వరు మొరాయించి పనిచేయకపోవడంతో అభాగ్యులందరూ సచివాలయం ఆవరణలోనే నిరీక్షిస్తున్నారు.

అంగన్‌వాడీలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరురూరల్:ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గుడ్లూరు మండలం, పొట్లూరు గ్రామంలోనీ ఎస్‌టి అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు పొట్లూరు ఎస్‌టి అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఓ మాధవి లత .సూపర్వైజర్ కామేశ్వరి. రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు .తల్లులు .పిల్లలు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-గుడ్లూరు:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో రాష్ట్ర ఆహార కమిషన్ అధికారులు బృందం శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలు భోజనం విధానం, సరుకుల నిల్వరూములు తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం భోజనానికి అవసరమైన సరుకులు నిల్వ ఉన్న గది పరిశుభ్రంగా లేదని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులకు సూచించారు.రెండు రోజుల పర్యటన నిమిత్తం నెల్లూరుజిల్లాకు విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు శుక్రవారం గుడ్లూరు, కందుకూరు మండలాల్లో పర్యటించారు. గుడ్లూరు లో జిల్లా పరిషత్ హై స్కూల్,అంగన్వాడి కేంద్రాన్ని ఫుడ్ కమిషన్ సభ్యులు తనిఖీ చేశారు..ఫుడ్ కమిషన్ సభ్యులు వెంట డీఎస్‌ఓ లీలారాణి, డిఎం అర్జున్ రావు, సమన్వయ అధికారి సైమన్ బాబు, వివిధశాఖల అధికారులున్నారు.

పిల్లలకు మంచిచెడులపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పిల్లల్లో మంచి చెడులపై అవగాహన కల్పించాల్సిన బా ధ్యత తల్లిదండ్రులదేనని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. వాణి స్పష్టం చేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైకోర్టు ఉత్తర్వుల మేరకు, నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం శుక్రవారం

మన్నూరు భాస్కరయ్యకు పితృవియోగం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :ఎపి రజకవృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య తండ్రి మన్నూరు రామస్వామి వృద్ధాప్య కారణాలతో గురువారం స్థానిక గిరిజ హాలు సెంటర్లోని ఆయన ఇంటి వద్ద మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను పార్టీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. రామస్వామి భౌతికకాయానికి జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గం మాదాల వెంకటేశ్వర్లు, ఎం మోహన్ రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, స్థానిక పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, రజక సంఘం జిల్లా కార్యదర్శి రేకుల కుంట అంకయ్య, నేరెళ్ల శ్రీనివాసులు, పార్టీ సభ్యులు,కార్యకర్తలు పూలమాలలేసి నివాళులర్పించారు.


భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అంగన్‌వాడీ టీచర్లకు పెన్షన్ బాధ్యతలను తొలగించాలి

ప్రజాశక్తి-కందుకూరు
అంగన్వాడి టీచర్లకు పెన్షన్ పంపిణీ బాధ్యతలు తొలగించాలని సిఐటియు కందుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జి రమేష్ ,ఎస్ కే సల్మాలు సిడిపిఒకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు పెన్షన్ పంపిణీ బాధ్యతలు వల్ల వారి సెంటర్ కార్యక్రమాలు సరిగా నిర్వహించలేకపోతున్నారని అంగన్వాడీ టీచర్లకు పెన్షన్ పంపిణీ బాధ్యతలు తొలగించాలని కోరారు.కార్యక్రమంలో కందుకూరు సిఐటియు అధ్యక్షుడు జి.రమేష్ ,సిఐటియు కార్యదర్శి ఎస్కె సల్మా, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ఎ గౌస్ పాల్గొన్నారు.

పలుచోట్ల ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు:బాలల దినోత్సవం సందర్భంగా “ చిల్డ్రన్స్ పార్కులో హెల్త్ ప్రోగ్రాం” మెడికవర్ వైద్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ బాలల ఆరోగ్యం – ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పునాది అన్నారు. చిన్నారుల్లో హెల్త్ అవగాహన పెంచడం, తల్లిదండ్రులకు సరైన ఆరోగ్య సూచనలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా మెడికవర్ యాజమాన్యం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనేక కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు:చిన్నతనం నుంచి పిల్లలకు స్నేహభావం, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలసి ఉండటాన్ని నేర్పించాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి.నరసింహ పిలుపు నిచ్చారు. శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని శెట్టిగుంటరోడ్డు ప్రాంతంలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు సింహపురి చిల్డ్రన్స్ క్లబ్ డివైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు చెంగయ్య డివైఎఫ్ఐ నగర్ కమిటీ సభ్యుడు కృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని సౌత్ ఆములూరు మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను అ త్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వరప్రసాద రావు మాట్లాడారు.

పజాశక్తి-కోవూరు:కోవూరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం.బాలల దినోత్సవం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోవూరు మండల డెవలప్ మెంట్ ఆఫీసర్ శ్రీ హరి రెడ్డి పాల్గొని గ్రంథాలయ వారోత్సవాల గురించి ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా కోవూరు సర్పంచి విజయమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాల అవశ్యకత గురించి చక్కగా వివరించారు. కార్యక్ర మంలో స్కూల్ హెడ్మాస్టర్ భారతి, రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ, అప్పల సుబ్బారావు, స్కూల్ టీచర్లు రజిత, పద్మరేఖ, సబీరా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లైబ్రేరియన్ సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.


నెల్లూరులో పాల్గొన్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-కందుకూరు:స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో న్యాయవాదులు పోకూరి కోటయ్య, పండిట్ సంపత్ కుమార్ ,ముప్పవరకు కిషోర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాలల హక్కులు గురించి, భారత రాజ్యాంగంలో బాల బాలికలకు పొందుపరిచిన చట్టాలపై అవగాహన కల్పించారు. బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్‌పి హైస్కూల్లో
కందుకూరు శాఖ గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా జెడ్ పి హెచ్ స్కూల్ హెచ్ఎం ఎం నరసింహమూర్తి వారోత్సవాలు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిపారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహమూర్తి, గ్రంథ పాలకురాలు నాగరజని, పాఠకులు సిబ్బంది పాల్గొన్నారు.


ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో

బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో
పట్టణంలోని పామూరు రోడ్డులోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందస్తుగా మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలవేశారు. అనంతరం బాల,బాలికలు నృత్య ప్రదర్శనలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా అలరిం చారు. యాజ మాన్య సిబ్బంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్క రరావు మాట్లాడారు.కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు:విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు చేరువైతే ఉన్నత విద్యతో పాటు పోటీ పరీక్షలలో నెగ్గి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డిలతో కలసి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. బాలికల శాస్త్రీయ నృత్యంతో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాల మొదటిరోజు ఆహుతుల సన్మానంతో ముగిసింది. కార్యక్రమంలో క్రెడాయ్ చైర్మన్ డి. రామకృష్ణ, ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు:బాలల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో డికె కళాశాల ప్రాంతం నుంచి కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ వరకు బాలలతో ర్యాలీని నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు , విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు:దేశాభివద్ధికి బాటలు వేసిన మార్గదర్శి ప్రణాళికల రూపకర్త జవహర్ లాల్ నెహ్రూ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి అన్నారు మద్రాస్ బస్టాండ్ వద్ద నెహ్రూ జయంతి సందర్భం గా పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాల సుధాకర్, ఫయాజ్, సురేష్, కే సంజయ్ కుమార్, సుధీర్, ఇర్ఫాన్ ,మల్లికార్జున్ రెడ్డి, గణేష్ రిజ్వానా, ధనుంజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి- ఉలవపాడు: జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు గ్రంథ పాలకులు డి కోటేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు:ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ కందుకూరు డిపో గ్యారేజీ వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు మాట్లాడుతూ శ్రీ శక్తి పథకం వల్ల ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మరికొన్ని డిమాండ్ చేశారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జి సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిపో ప్రచార కార్యదర్శి కెఎస్ రావు ,డిపోకార్యదర్శి డి రమణయ్య ,జిల్లా సహాయ కార్యదర్శి కె నీరజ, డిపో కోశాధికారి ఎస్‌కె రబ్బానీ,డిపో అధ్యక్షులు డి మాలకొండయ్య, ఉపాధ్యక్షులు ఎస్‌కె ఎస్ భాషా, సహాయ కార్యదర్శి ఎస్ మహేంద్ర, కమిటీ సభ్యులు బీవీ సుజాత, ఎస్‌కె బాబు, హనీఫ్, పిజె కుమార్, యల్‌బి చారి, వి రాము, డిబి నాయుడు పాల్గొన్నారు.



అవినీతి, అక్రమాల్లో ఆరితేరిన టిడిపి:వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు:ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేయొద్దని వైసిపి చేసిన నిరసన కార్యక్రమంలో ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ లేవనెత్తిన అవినీతి అంశాలను పక్కనపెట్టి వ్యక్తిగత విషయాలు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడటం సరైనది కాదని వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక పామూరు రోడ్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో హితవు పలికారు.కందుకూరు అధికార పార్టీ ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రమాలు మట్టి ,ఇసుక దందా, రేషన్ మాఫియా కల్తీ మద్యం పేకాట శిబిరాల నిర్వహణలాంటి అంశాలపై మాట్లాడితే సరైన సమాధానం చెప్పలేక తెలుగుదేశం పార్టీ నాయకులు పిచ్చి పిచ్చి ప్రేలాపన పేలుతున్నారని అన్నారు.పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ బుర్రాను విమర్శించే స్థాయి మీది కాదన్నారు. సమావేశంలో గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, రావులకొల్లు బ్రహ్మానందం, తల్లపనేని గోపి, కూరపాటి వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం 14వ తేదీ ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేధా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ టి. సి. వి. సుబ్బయ్య, విశ్రాంత గ్రేడ్-2 గ్రంథపాలకులు ఎ.గోవింద్ రెడ్డి విచ్చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. పిల్లలు దేశభక్తి గీతాలను ఆలపించారు. పిల్లలకు చాక్లెట్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జ్ లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరావు గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను తెలియజేసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రజాశక్తి-జలదంకి : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నెహ్రూ జయంతి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రమైన జలదంకి గ్రంథాలయ శాఖలో వేడుకలు జరిగాయి. గ్రంథాలయ శాఖ అధికారి ఎం విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాలకొండ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమంలో తనకు ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమనియల్‌తో సహోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పుస్తక పఠనం, మాతృభాషపై మమకారం, మానసిక వికాసం, బాలసాహిత్యమే లక్ష్యంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు పి.వేదవతి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్రాపురం పిఎంశ్రీ పాఠశాల జామ్ఞావ సాహితీ చైతన్య నిలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించి తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ రత్న పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు మున్వర్, బ్రహ్మారెడ్డి, అరుణకుమారి, నిర్మల, రసూల్, గంగాధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణి ప్రారంభించారు. అనంతరం లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరావు వారోత్సవాల ప్రాముఖ్యతను తెలియజేశారు.

సాగుకు నీటి విడుదలపై సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి : పొన్నబోయిన చెంచురామయ్య జలాశయం నుండి సాగుకునీటి విడుదల చేసేందుకు తేదీని ఖరారు చేయడానికి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇరిగేషన్ డిఇ చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పొన్నబోయిన చెంచురామయ్య గండిపాలెం జలాశయం ఆయకట్టు రైతుల సమావేశం 15న శనివారం ఉదయం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అరుసువల్లి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశం గండిపాలెం ప్రాజెక్టు వద్ద జరుగనని ప్రాజెక్ట్ నుండి సాగునీటి విడుదల తేదీని ఖరారు చేయడం జరుగుతుందని ముఖ్యంగా ప్రాజెక్టు కమిటీ సభ్యులు డిస్ట్రిబ్యూటరీ సాగునీటి సంఘం అధ్యక్షులు మెంబర్లు, రైతులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ప్రతి సభ్యులు తమ సూచనలు తెలపాలని కోరారు.

బుక్‌లెట్స్ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యార్థుల అసెస్మెంట్ బుక్‌లెట్స్‌ను ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్‌వి చింతల తిరుమలపురం మెయిన్ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అందులో భాగంగా విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తున్నారని విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులకు పరిసరాల విజ్ఞానం గురించి బోధించారు. ఎస్‌వి చింతల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణమ్మ, ఉపాధ్యాయులు రామాంజనేయులు, తిరుమలాపురం మెయిన్ పాఠశాల హెచ్ఎం రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

ప్రజాశక్తి - ఉదయగిరి : బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి విద్యార్థినీ విద్యార్థులకు 150 స్టీల్ ప్లేట్లను కృష్ణారెడ్డిపల్లి గ్రామ కల్లూరి రవీంద్రరెడ్డి, తమ్ముడు కల్లూరి ఇంద్రసేనారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.మాధవరావు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి ఇలాగా గ్రామంలోని విద్యార్థుల భవిష్యత్తు కోసం వారు అందించిన దాతృత్వం పలువురికి ఆదర్శంగా నిలవాలని గ్రామాల అభివృద్ధితోపాటు పాఠశాల అభివద్ధికి పిల్లల చదువులకు తోడ్పాటును ఇలా సేవా దృక్పథం కలిగి ఉండడం చాలా మంచిదని ఆయన వారిని అభినందించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కల్లూరి కుటుంబ సభ్యులకు కృజ్ఞతలు తెలిపారు.

పిహెచ్‌సి సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి, కలిగిరి : 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే ఎస్‌సిడిసి అనుమానిత లెప్రసి కేసులను గుర్తించే కార్యక్రమం గురించి పిహెచ్‌సి సిబ్బందికి ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి అనుమానిత లెప్రసి కేసులను పిహెచ్‌సికి రిఫర్ చేయాలని సూచించారు. 0-5 సంవత్సరాల పిల్లలో వచ్చే న్యుమోనియాకి సంబంధించిన లక్షణములు గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. నవంబర్ 14 డయాబెటిస్ దినోత్సవం కనుక ప్రజలు కు డయాబెటీస్ వ్యాధిని గురించి అవగాహన కలిగించాలని సిబ్బందికి తెలియజేశారు. సిహెచ్ఒ సాయిలక్ష్మి, హెచ్ ఎస్ మేరీ, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 1వ వార్డు అడవి రాజుపాలెంలో వున్న ఉన్నత పాఠశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాలల దినోత్సవం, మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. కావలి మండల న్యాయాధికారిక సంస్థ చైర్మన్ ఎ.గీతా వాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబెర్ మరియు న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ ఎం. మాలకొండారెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు వి.మాధవి, టీచర్స్ శైలజ, సుబ్బలక్ష్మి, రమణయ్య, మోహన్, పిల్లలు పాల్గొన్నారు.

చేనేత మగ్గాలు పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట గ్రామపంచాయతీలో, చందులూరుపాడు గ్రామాల్లోని చేనేత మగ్గాలను చేనేత జౌళి శాఖ డిఒ కె.బాలసుబ్రమణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మొంథా తుపాన్ ప్రభావంతో చేనేత మగ్గాల గుంతలో నీళ్ల చేరి, ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు చేనేత కార్మికులు అర్జీని సమర్పించడంతో, పరిశీలించినట్లు, ఇది కేవలం చేనేత మగ్గాలలో నీరు చేరిన వారికి పారితోషంగా ఇచ్చే బియ్యం తదితర వస్తువుల కోసం చేసిన తనిఖీ మాత్రమేనని అర్హులైన వారి జాబితాను త్వరలోనే కలెక్టర్‌కి సమర్పించి తగు న్యాయం చేస్తామని తెలియజేశారు. బిట్ వన్, బిట్2 సచివాల సిబ్బంది సుబ్బారావు, అప్సర, కార్మికులు పాల్గొన్నారు.

కమిషనర్ అకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మున్సిపాలిటీ పరిధిలోని పెద్దూరు, ఇసుకపాలెం, రామకృష్ణనగర్ సచివాలయాలను కమిషనర్ డి బాలకృష్ణ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అటెండెన్స్, మెమొంట్ రిజిస్టర్, ఆన్లైన్ అటెండెన్స్‌లతో పాటు వివిధ రకాల రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల ఉద్యోగులు ఫీల్డ్ విజిట్, ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో కచ్చితంగా మెమొంట్ రిజిస్టర్లో సంతకాలు చేయాలన్నారు. విధుల నిర్వహణలో సిబ్బంది అలసత్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

ఐపిసి రెడ్డికి విశ్వోదయ జీవిత సాఫల్య సభ్యత్వం



ప్రజాశక్తి-కావలి : ఉషోదయ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా వింగ్ కమాండర్ ఈతముక్కల ప్రేమ చంద్రారెడ్డికి విశ్వోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విస్వోదయ జీవిత సాఫల్య సభ్యత్వ అవార్డును శుక్రవారం స్థానిక ఎంఎం హాలులో జరిగిన సభలో అందజేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన విశ్వదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యాధికులు విట్స్ కళాశాల డైరెక్టర్ ఐపిసి రెడ్డికి జీవిత సాఫల్య పురస్కారం అందజేయడం హర్షనీయమన్నారు. ఆయన సేవలను విశ్వదయ విద్యాసంస్థల కుటుంబ సభ్యులు విద్యాసంస్థల సిబ్బంది ప్రతిఒక్కరూ మర్చిపోలేరన్నారు. ఈ సత్కారము జరిగిన సభలో ముఖ్య అతిథులుగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ వెంకటేష్ బాబు, ఆయన సతీమణి రాధ, జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి, విట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి డైరెక్టర్ కూనంతాతిరెడ్డి విశ్వో దయ బాలుర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వినయ్ శంకర్ రెడ్డి,బాలికల పాఠశాల కరస్పాండెంట్ జే.జ్యోతి శ్రీ, విట్స్ కళాశాల డైరెక్టర్ ప్రత్యూష రెడ్డి, విశ్వోదయ విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ స్కూల్స్‌ను బలోపేతం చేయాలి



అనంతసాగరంలో..



కొండాపురంలో

ప్రజాశక్తి-అనంతసాగరం : అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అనంతసాగరం ప్రాజెక్ట్ సిఐటియు నాయకురాలు సునీత మాట్లాడుతూ ప్రీ స్కూల్‌ను బలోపేతం చేయాలని 3నుండి 6సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో ఉండే విధంగా ప్రభుత్వం జిఒ ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేయాలని, ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫారం, ట్రై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని, పిల్లలకు ఇచ్చే మెనూ కాంటిజెన్సీ పెంచాలన్నారు. అలాగే ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని, అంగన్‌వాడీలకు అదనపు పని భారం రద్దు చేసి ఆన్లైన్ వర్క్ తగ్గించాలని,ఆన్లైన్ వర్క్ కోసం కొత్త 5జి ఫోన్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి అన్వర్ బాషా, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుబ్బమ్మ, పెంచలమ్మ, నిర్మల, నూర్జహాన్, మధునిక, అనిత, మదీన, జ్యోతి, భారతి, బేబీ, బుజ్జమ్మ, అంగన్‌వాడీలున్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్స్‌ను బలోపేతం చేయాలని సియుటీసి అంగన్‌వాడీ క్లస్టర్ చైర్మన్ వల్లూరి మమత అన్నారు. శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు సాయి పేట సచివాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలోనే ఉంచాలని ప్రయివేట్ పాఠశాలల్లో వీరిని చేర్చుకునేందుకు అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను అంగన్‌వాడీలో విలీనం ఆపాలని, మధ్యాహ్న భోజనం మెనూ ఛార్జీలను పెంచాలన్నారు. ఈ మేరకు వినతి పత్రం పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌కు అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీదేవి, శుభరత్నమ్మ, శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న ఆర్‌టిసి కార్మికులు

ప్రజాశక్తి-కావలి : ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కావలి డిపో ఎస్.డబ్ల్యు.ఎఫ్. కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా డిపో సెక్రటరీ సి.హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్త్రీశక్తి పథకంలో వస్తున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. సిబ్బంది నియామకాలను చేపట్టాలన్నారు. 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నిటిని తక్షణం చెల్లించాలన్నారు. మహిళా ప్రయాణికులకు స్మార్ట్ కార్డులు ఇవ్వాలన్నారు. సిబ్బందిపై దాడి చేస్తే కఠినచర్యలు చేపట్టాలన్నారు. ప్రమోషన్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆర్టీసీ రూట్లలో ప్రయివేట్ ట్రావెల్స్ అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. బస్ స్టేషన్ల ప్రయివేటీకరణ విధానాలు మానుకోవాలన్నారు. విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసికే ఇవ్వాలన్నారు. అక్రమ సస్పెన్షన్లు ఆపాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులపై అక్రమ సస్పెన్షన్లు ఆపాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. సిబ్బంది ప్రమోషన్లను తక్షణం పూర్తి చేయాలన్నారు. డ్రైవర్ కండక్టర్ మెకానిక్‌లతో పాటు మిగిలిన అన్ని కేటగిరీల ఉద్యోగులకు ఆర్‌టిసిలో ఉన్న విధంగానే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సిబ్బంది సమస్యల పోరాటంలో సిఐటియు వారికి అండగా ఉంటుందని తెలిపారు. ధర్నా అనంతరం డిపో మేనేజర్ ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు రోశయ్య, ఎన్. మధు ఎ.సి.వి. కుమార్, ఎస్.కె. అబ్దుల్‌కరీం, పి.రాంబాబు, ఎస్.కె.సలీం, ఎస్.ఎ.వాసులు, ఎల్.కె. ఎస్.రాజు పి.అజిత్, సయ్యద్ అమీర్ జాన్, ఎస్.కె. మొహిద్దీన్, కె.పి.ఎస్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల బాలల దినోత్సవ వేడుకలు



ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘ నాయకులు సుధాకర్ రావు, బి.శ్రీనివాసులు, కృష్ణమాచారి, సాదిక్ హుస్సేన్, శ్రీరాములు, లక్కు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నెహ్రూ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాలకు 100 రకరకాల కథల పుస్తకాలను గ్రంథాలయంలో ఉంచేందుకు బహుకరించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారులు తోట శ్రీనివాసులు, టి వెంకటేశ్వర్లు బాలల దినోత్సవం నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దళితవాడ పాఠశాలలో జరుగుతున్న బాలల దినోత్సవ వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు షేక్ షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థికి గుర్తుగా బహుమతులు, చాక్లెట్లు, స్టేషనరీ సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సాయిప్రసాద్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రామమూర్తిపేటలోని 'మున్సిపల్ మోడల్ స్కూల్'లో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయ రాలు బి.సాయి కుమారి, ఉపాధ్యాయులు, కలయిక విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు ఇలింద్ర లావణ్య, జి.రాం ప్రసాద్, సభ్యులు నక్కా.సాయిరాం ప్రసాద్, హరినారపరెడ్డి, చెన్నా వెంకట్రామయ్య, బి.కవిత, అడ్వైజర్ సి.శారద, ప్రముఖ హెూమియో డాక్టర్ ఎన్.అరుణకుమారి శ్రద్ధాంజలి ఘటించారు. ఉపాధ్యాయినులు ఎన్. సాయికుమారి, జి. మేరీ మంజుల, దొరసానమ్మ, కె. రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : భారతదేశపు మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్.డి.చౌదరి నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. కార్యక్రమంలో గణితఉపాధ్యాయుడు సి.హెచ్. బ్రహ్మయ్య, హిందీ ఉపాధ్యాయుడు షేక్. ఖాదర్‌షరీఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఆకుల రమణయ్య అధ్యక్షతన శుక్రవారం భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని స్థానిక పెన్షనర్ల భవనంలో జరుపుకున్నారు. ఇంకను వరప్రసాద్, నరసింహారావు, నాగేశ్వరరావు, కృష్ణారావు, కల్లయ్య, వసుంధర, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి మండలంలోని సర్వాయపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. 6, 7 తరగతుల విద్యార్థులను జూనియర్స్ విభాగంగానూ 8,9,10 తర గతుల విద్యార్థులను సీనియర్స్ విభాగం గానూ ఏర్పాటుచేసి మ్యూజికల్ చైర్స్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్ తదితర ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం కావలి రెడ్ క్రాస్ భవనంలో బాలల దినోత్సవం నిర్వహించారు. జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్, రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యుడు బెజవాడ ప్రసన్నకుమార్, కన్వీనర్లు గాదిరెడ్డి హరనాధ్, పి. సాయికుమార్ చిన్నారు లకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, డాక్టర్ పాములూరు శ్రీధర్, డాక్టర్ షాజియా, కె శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విడవలూరు ఎస్ఐ నరేష్ శుక్రవారం విడవలూరు గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విడవలూరు ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అక్షర స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, యాజమాన్యం, విద్యార్థులు, గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని పడుగుపాడు రామానాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ ఎన్టీఆర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు శు క్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించు కుని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జరూన్ విద్యాపరమైన వస్తువులను, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఇలియాజ్, సురేష్, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : శాఖ గ్రంథాలయం కొడవలూరులో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కొడవలూరు ఎంఇఒ వసంతకుమారి ప్రారంభించారు. అనంతరం బాలల దినోత్సవం, చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, సచివాలయ కార్యదర్శి మురళి, సిబ్బంది విద్యార్థులు కె.రాజేశ్వరి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు : విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నాయకులు పేర్కొన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగుల సమావేశం డివిజన్ అధ్యక్షులు ఓంకార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు కొండమూరి హాజరత్తయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లు 2025 తీసుకువచ్చి డిస్కంలను ప్రయివేటీకరణ చేయాలని ఉందన్నారు. ఇప్పటివరకు వ్యవసాయానికి పరిశ్రమలకు పేద ప్రజలకు విద్యుత్ తక్కువ ధరకు అందిస్తూ దేశాభివృద్ధికి వెన్నెముకగా ఉన్న విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను సంస్థ లో విలీనం చేస్తే విద్యుత్ రంగాన్ని కాపాడుకొన్నట్టే అన్నారు. 2025 నవంబర్ 20న విజయవాడ విద్యుత్ సౌధ వద్ద జరిగే సామూహిక రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. గ్రేడ్-2 జె ఎల్ ఎం లకు ఏ పి ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలన్నారు. పీస్ రేట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుఇఇయు డివిజన్ కార్యదర్శి విజయ రామిరెడ్డి, యుఇసిడబ్ల్యూయు కార్యదర్శి శ్రీనివాసులు, శేషయ్య, ఈటె మహేష్, శివ పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పేద విద్యార్థుల కోసం గత వైసిపి ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి మంజూరు చేయించి అందులో 5 కళాశాలలు నిర్మాణం పూర్తి చేయించారని, అయితే చంద్రబాబు స్వార్థంతో తన వారి కోసం వాటిని ప్రయివేట్ పరం చేసేందుకు కుట్రపన్నడం దారుణమని వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కార్యవర్గ సభ్యులు మండిపడ్డారు. వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు కూరపాటి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మెడికల్ కళాశాలలు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమంలా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు జయకుమార్ రెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ పిపిపి విభాగాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నా చంద్రబాబు ప్రయివేటీకరణ దిశగా జీఓలు తేవడం దారుణమన్నారు. ఇప్పటికైనా మనస్సు మార్చుకొని మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను విరమించుకోవాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నోటి వినయ్ కుమార్ రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పరంధామయ్య, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నందా ఓబులేసు, ఎఎస్‌పేట మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కె ప్రసాద్ రెడ్డి, పట్టణ ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొప్పోలు వెంకటేశ్వర్లు, పార్టీ మున్సిపల్ విభాగ జిల్లా కార్యదర్శి నందవరం ప్రతాప్, ఎఎస్‌పేట సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు వేలమూరి హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

16న వనభోజన మహోత్సవం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మర్రిపాడు మండల కేంద్రంలో పిఎస్ఆర్ బృందావనంలో 16వ తేదీ ఉదయం9 గంటలకు కార్తీక మాస వనభోజనోత్సవానికి యాదవులందరూ కుటుంబ సమేతంగా వనభోజనం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని యాదవ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా యాదవ ట్రస్ట్ భవన అధ్యక్షులు బొమ్మి కిషోర్ యాదవ్ యాదవ ఎంప్లాయిస్ అసోసియేషన్ (యాపా) అఖిల భారత యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉడతా శైలజాయాదవ్ పోలిపోయిన మాధవరావు (యాపా) నాయకులు రామచంద్రయ్య యాదవ్ ఆత్మకూరు పట్టణంలోని స్థానిక యాదవులతో కలిసి వనభోజన మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎనెల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం, నూతనంగా నియమితులైన యాదవఉపాధ్యాయులకు సత్కారం ఉంటుందని తెలియజేశారు.

వాహనదారులకు సూచనలు

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం సాయంత్రం హెల్మెట్ వాడకంపై కావలి రూరల్ పోలీసులు వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సి.ఐ. రాజేశ్వర రావు మాట్లాడుతూ హెల్మెట్ వాడకం వల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ఎక్కువగా తలకు దెబ్బ తగలడం వల్ల వాహనదారులు మృతి చెందుతున్నారని తెలిపారు. హెల్మెట్ వాడి ప్రాణాలను రక్షించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు తిరుమల్ రెడ్డి, బాజి బాబు, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ద్విచక్ర వాహన దారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ఇందుకూరుపేట ఎస్ఐ నాగార్జున రెడ్డి తెలిపారు. శుక్రవారం చిల్డ్రన్స్ డే సందర్భంగా శ్రీ శివ శివాని ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో మండలంలోని ఆరోమైల్ సెంటర్ వద్ద పిల్లలతో వినూత్నంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున్ రెడ్డి, విద్యార్థులతో కలిసి ఫ్లకాట్లు పట్టుకొని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ లేని వాహనదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి హెల్మెట్ లేకపోతే జరిగే పరిణామాలు గురించి వాహనదారులకు వివరించారు. కార్యక్రమంలో శివ శివాని ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నారాయణ స్వామి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని రూరల్ సిఐ పాపారావు వాహనదారులకు హెల్మెట శ్రీరామరక్ష అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉలవపాళ్ల, జాతీయ రహదారిపై అల్లూరు, పోయే రోడ్డు దగ్గర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్, అల్లూరు ఎస్ఐ ప్రభాకర్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ఎస్ఐ శ్రీనివాసరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలియని వ్యక్తులతో వ్యక్తి గత సమాచారాన్ని పంచుకోకూ డదని, అనుమానస్పద లింక్‌లు, లోన్‌యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లను వాడకూడదన్నారు. ఆన్లైన్‌లో ఏదైనా కొనుగోలు లేదా లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిట్రగుంట అభివృద్ధికి సహకరించాలి



ప్రజాశక్తి-బిట్రగుంట : రైల్వే పరంగా అభివృద్ధి సహకరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ సెక్రటరీ సిహెచ్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బిట్రగుంటను రైల్వే పరంగా అభివృద్ధి చేయడం ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్‌ను బిట్రగుంట హాలో నిలుపుదల చేయాలని, సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ సిహెచ్ శంకర్రావు సమక్షంలో సెంట్రల్ మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ సెక్రటరీ మైకేల్ విజయవాడలో జరిగే 55 యానివల్ సమావేశానికి వచ్చిన ఎఐఆర్ఎఫ్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ శివ గోపాల్ మిశ్రాకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ బిట్రగుంట సెక్రటరీ సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కరోనా సమయంలో ఆగిపోయిన రైళ్లను పునర్ ప్రారంభించాలని బిట్రగుంటను రైల్వే పరంగా అభివృద్ధి చేయాలని, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే కార్మికులు పాల్గొన్నారు.